విశాలాంధ్ర → విశాఖపట్నం → అనకాపల్లి → అల్లూరి సీతారామరాజు

స్వాతంత్ర సమరయోధులలో గిరిజనులు ఉండడం గర్వకారణం

గవర్నర్ అబ్దుల్ నజీర్

విశాలాంధ్ర - అరకులోయ: ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వాన్ని ఎదిరించి పోరాడిన యోధులులో గిరిజనులు ఉండడం గర్వకారణంగా ఉందని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. బుధవారం అరకులోయలోని రవ్వలగుడ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన గిరిజనుల ఆరాధ్య దైవం భగవాన్ భిర్సాముండ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవంబర్ 15న జాతీయ గౌరవ దివాస్ పేరుతో భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తుందన్నారు. జాతీయ గౌరవ దివస్ 2023 వికసిత భారత సంకల్ప యాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొనడం సంతోషదాయకంగా ఉందన్నారు. భగవాన్ బిర్సా ముండా, మర్రి కామయ్య, అల్లూరి సీతారామరాజు వంటి స్వతంత్ర సమరయోధులు గిరిజన ప్రాంతాల నుండి పోరాటంలో పాల్గొనడం గర్వంగా చెప్పుకోవాల్సిన విషయమే అన్నారు. లక్ష 54 వేల అర్హులైన గిరిజన లబ్ధిదారులకు మూడు లక్షల 23 వేల ఎకరాల అటవీ భూమిపై గిరిజనులకు యాజమాన్యపు హక్కు పత్రాన్ని కల్పించి పోడు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరకు, పాడేరు ఎమ్మెల్యేలు చెట్టి ఫాల్గుణ, భాగ్యలక్ష్మి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జే.మురళి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, సంయుక్త కలెక్టర్ శివ శ్రీనివాస్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అభిషేక్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఏఎస్పీ దీరజ్, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, గిరిజన సహకార సంస్థ చైర్ పర్సన్ శోభ స్వాతిరాణి, అధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు.

సీపీఐ 30 గంటల దీక్ష గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - మల్కాపురం: సీపీఐ 30 గంటలు నిరసన దీక్ష గోడపత్రికను 63వ వార్డులో ఆవిష్కరించారు. సీపీఐ పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి సత్యాంజనేయ, గుడాల రాంబాబు గోడపత్రికను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ కరువు జిల్లాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, కృష్ణా జలాల పంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని, కరువు నివారణ సహాయక చర్యలు చేపట్టాలని 21, 20 తేదీలలో విజయవాడలో 30 గంటలు నిరసన దీక్షను చేపడుతున్నట్టు తెలిపారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కనకరాజు, రమేష్, కామేశ్వరరావు, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ అడివివరం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయోద్యమ నేతల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. తొలుత గ్రంథాలయ ఉద్యమకారులు అయ్యంకి వెంకటరమ ణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ విశ్రాంత కార్యదర్శి పెంకి కెష్టారావు, రీడర్స్ పోరం కమిటీ అధ్యక్షుడు బి.బి.రాజేంద్ర ప్రసాద్, స్థానిక కార్మిక నాయకులు సి.హెచ్.సూర్యనారాయ ణరాజు పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి ఎన్.వి నరసింహం ఆధ్వర్యంలో విశ్రాంత కార్యదర్శి కృష్టారావును దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో స్థానిక న్యాయవాది కొల్లా రామకృష్ణ, స్థానిక వక్త ఎవిఎస్ భాను మూర్తి, టి.పి.కె.వర్మ, పాఠకులు బాలాజీబాబు, కిరణ్, రవి, సూర్య మోహన్, రాజేష్, వి.కవిత, వర, సతీష్, అను తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - పెదగంట్యాడ: 75వ వార్డు నీలాపు వీధి కుంచమాంబ ఆలయంలో 40 లక్షల రూపాయల విలువైన ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి అధ్యక్షతన గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, గాజువాక వైసీపీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, నేతలు గొందేసి మహేశ్వర రెడ్డి, పెద్దాడ సోము నాయుడు, శ్రిముసిరి శ్రీనివాసరావు, అండిబోయిన రాము నాయుడు, దొమ్మేటి పెరుమాళ్, ములకలపల్లి పెంటయ్య, గొందేసి పెద రెడ్డి, తిప్పల నితీష్ రెడ్డి, గొందేసి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

అంతర్జాతీయ పారా క్రీడల్లో రాణించిన రొంగలి రవి

విశాలాంధ్ర - కె.కోటపాడు: అంతర్జాతీయ పారా క్రీడల్లో షాట్ పుట్ విభాగంలో రజత పతకం సాధించిన క్రీడాకారుడు రొంగలి రవిని మాడుగుల నియోజకవర్గ టీడీపీ నాయకులు పైలా ప్రసాదరావు, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. మండలం వారాడ పంచాయతీ చిరికివానిపాలెం గ్రామానికి చెందిన రవి చైనా దేశంలో జరిగిన ఆసియా 2023 పారా క్రీడల్లో భారత్ తరుపున పాల్గొని షాట్ పుట్‌లో రజత పతకం సాధించారు. రొంగలి రవికి పైలా ప్రసాదరావు 5 వేల రూపాయలను ప్రోత్సాహకంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల అప్పలనాయుడు, సింగన్నదొరపాలెం సర్పంచ్ వెలగల పైడం నాయుడు, కింతాడ మాజీ సర్పంచ్ బందారు నరసింహనాయుడు, జనసేన నాయకులు రాయవరపు మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర - వి. మాడుగుల: మాడుగుల మండలం తాటిపర్తి ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఓ వి.రాజేశ్వరరావు, ఎల్ఎఫ్ ఎస్.జోగేశ్వ రరావు, డిఒపి నానాజీ, ఎఫ్ ఎంపివిఆర్.మూర్తి, హెచ్‌జి వరహాలరావు, హెచ్‌జి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

జెడ్పీ వైస్ చైర్మన్ పదవికి బి ఫారం సమర్పించిన జెడ్పీటీసీ

విశాలాంధ్ర - పద్మనాభం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో పద్మనాభం మండలం జెడ్పీటీసీ సుంకరి గిరిబాబు వైసీపీ మూడు జిల్లాల కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి సమక్షంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవికి బి ఫారం సమర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసి గిరిబాబు మాట్లాడుతూ సీఎం జగన్ ఆశీస్సులతో, అందరి సహకారంతో జడ్పీ వైస్ చైర్మన్ పదవి వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గొలుగొండ: భగవాన్ బిర్సా ముండా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు, ఏఎల్ పురం మేజర్ పంచాయతీ సర్పంచ్ లోచల సుజాత అన్నారు. అల్లూరి సీతారామరాజు నందనవనంలో బిర్సా ముండా 149వ జయంతి వేడుకలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి వి.నాగ శిరీష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థి దశ నుంచి చదువుపై మక్కువ పెంచుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా మోనటరింగ్ సభ్యులు అప్పలరాజు, నర్సీపట్నం డివిజన్ ఎస్సీ, ఎస్టీ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ చెట్ల చలపతి, నర్సీపట్నం మార్కెటింగ్ డైరెక్టర్ గంగరాజు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, నరేష్ హెచ్‌డబ్ల్యూఓలు మల్లేష్ పాల్గొన్నారు.

అర్జీలకు స్పష్టమైన పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర - పరవాడ: జగనన్నకు చెబుదాం (స్పందన)కు వచ్చే అర్జీలకు స్పష్టమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. పరవాడ మండలం వెన్నెలపాలెం సింహాద్రి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులను స్వీకరించారు. పరిష్కార తిరస్కరణకు గల కారణాలను అర్జీదారులకు వివరంగా తెలియజేయాలన్నారు. ఈ స్పందనలో 67 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్‌తో పాటు అసిస్టెంట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణరాజ్, డ్వామా పీడీ ఇ.సందీప్, ఆర్డీఓ ఎ.చిన్నికృష్ణ, జీఎస్ డబ్ల్యూఎస్ ప్రత్యేకాధికారి మంజులావాణి తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి జగనే ఎందుకు సీఎం కావాలి

విశాలాంధ్ర - మునగపాక: మునగపాక మండలం పాటిపల్లి, వెంకటాపురం గ్రామంలో సచివాలయంలో ఆంధ్రకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు అధ్యక్షతన సచివాలయ పరిధిలో ఉన్నటువంటి అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరించారు. 2014 ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చినటువంటి హామీలు వాటిలో ఏమైనా నెరవేర్చారా అనే ఒక ప్రశ్నావళిని ప్రతి వాలంటీరు కూడా ఆయా క్లస్టర్ లో ఉన్నటువంటి గృహ యజమానుల వద్ద చదివి వినిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పెంటకోట సోమ సత్యనారాయణ, మండల జెసిఎస్ కన్వీనర్ పొలిమేర పూర్ణచంద్ర, గణేశ్వరరావు, పాటిపల్లి గ్రామ సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు, ఎంఎల్‌ఓ సంజయ్ పాల్గొన్నారు.

పోర్టు పెన్షనర్ల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - విశాఖ : హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం బుధవారం అల్లిపురంలోని సీపీఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి చౌదరి అప్పారావు అధ్యక్షత వహించారు. ఐదు సంవత్సరాల వేజ్ రివిజన్, ఫిట్మెంట్ తదితర అంశాలపై చర్చించారు. లైఫ్ సర్టిఫికెట్లను ఇవ్వనివారుగా అందజేయాలని కోరారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మికులకు సంఘీభావం తెలపాలని నిర్ణయించారు. పోర్టులో పెన్షన్ అదాలత్ నిర్వహించాలని కోరుతూ తీర్మానం చేశారు. పోర్టు ఆసుపత్రిలో నాసిరకం వైద్యం, స్పెషలిస్ట్ డాక్టర్లు లేకపోవడం, మందుల సమస్య పై చర్చించారు. డిసెంబర్ నెలాఖరులో పెన్షనర్ల పిక్నిక్ నిర్వహించాలని తీర్మానించారు.

షెడ్లు నిర్మాణానికి మోక్షం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలంలో గంభీరం, బోయిపాలెం గ్రామాలకు చెందిన సుమారు 50 రజకుల కుటుంబాల దోబీ కాలనీ షెడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీ బొట్ట ధనలక్ష్మి రామకృష్ణ, సెక్రటరీ చలపతి, ఇంజినీర్ హర్ష, ఇల్లిపిల్లి నర్సింగ్, తెల్లపు గోవింద్ దొడ్డి, పద్మ, కిలాణి శ్రీను, ప్రెసిడెంట్ రాము, శ్రీను పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి

విశాలంధ్ర - అచ్యుతాపురం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా అచ్యుతాపురం శాఖా గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. లైబ్రేరియన్ డి.కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే బుక్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కైట్స్ స్కూల్ టీచర్ లలిత పాల్గొన్నారు.

ఏయూ స్వయం సమృద్ధికి కృషి: వీసీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం స్వయం సమృద్ధి సాధించే లక్ష్యంతో వర్సిటీలో అందరూ పనిచేయాల్సి ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఏయూ పరిపాలనా భవనంలో పనిచేస్తున్న సుమారు ఐదు వందల మందికిపైగా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏయూ ఖ్యాతి జాతీయ స్థాయిలో ద్విగుణీకృతం కావడం పట్ల వీరు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూ చుట్టూ ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ పార్క్‌లు భవిష్యత్తులో ఏయూకు ఆర్థిక వనరులుగా మారతాయన్నారు. నాలుగు సంవత్సరాల పటిష్ట ప్రణాళిక మంచి ఫలితాన్ని అందించిందన్నారు. విభిన్న శాఖలు కలిగిన ఏయూ 3.74 సిజిపిఏ సాధించడం ఒక రికార్డుగా నిలుస్తుందన్నారు. తాను వర్సిటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి అవసరమైన శక్తిని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి రూపంలో తనకు లభించిందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఓఎస్‌డీ ఆచార్య వి.కృష్ణమోహన్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ 36 గంటల దీక్షను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక, సామాన్య ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విజయవాడలో ఈనెల 27, 28 తేదీలలో రెండు రోజులు పాటు జరిగే మహాధర్నాను జయప్రదం చేసేందుకు గాజువాకలో ఈనెల 20న నిర్వహించే సన్నాహక సమావేశాలను జయప్రదం చేయాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో గల సీపీఐ కార్యాలయంలో బుధవారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు, ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ వై.ఎన్. భద్రం, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజన దొరబాబులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల వ్యతిరేక చట్టాలు రద్దు చేసే వరకు పోరాడిన రైతులపై కేంద్రం ప్రభుత్వం కక్ష కట్టిందని అన్నారు. కార్మికులు పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 400 కార్మిక చట్టాలను 44 కోడ్‌లుగా కుదించి కార్మిక హక్కులు కాలరాసిందన్నారు. దీనికి వ్యతిరేకంగా జరిగే సన్నాక సమావేశానికి రైతు, కార్మిక సంఘాల నాయకులు తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కే.సన్యాసిరావు, ఏఐటీయూసీ నాయకులు కోన లక్ష్మన్న, రైతు సంఘం నాయకులు కోరుబిల్లి శంకర్రావు, సత్యనారాయణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

టిక్కెట్ ఎవరికిచ్చినా కలిసి పనిచేద్దాం

టీడీపీ, జనసేన పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - పాయకరావుపేట: టీడీపీ, జనసేన అధిష్టానాలు ఎవరికి టిక్కెట్టు ఇచ్చినా అందరూ కలిసి పని చేయాలని టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గెడ్డం బుజ్జితోపాటు పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక రఘుపతి ఫంక్షన్ హాలులో టీడీపీ, జనసేన పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది. అనిత మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని జగన్ భ్రష్టు పట్టించారన్నారు. గ్రామాల్లో ఓటర్ల జాబితా అస్తవ్యస్తంగా ఉందన్నారు. టీడీపీ పార్టీలో అనుభవం ఉన్నవారు, జనసేనలో ఉడుకు రక్తం ఉన్నవారు కలిస్తే విజయం మనదే అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. 2014లో టిడిపి, జనసేన, బిజెపి కలిసి పనిచేస్తేనే తాను ఎమ్మెల్యేగా గెలిచానని వంగలపూడి అనిత అన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి గెడ్డం బుజ్జి మాట్లాడుతూ ఇరు పార్టీల పొత్తులో ఎవరికి టిక్కెట్టు ఇచ్చినా అందరూ కలిసి పనిచేయాలన్నారు. గ్రామాల్లో నాయకుల మధ్య చిన్నపాటి విభేదాలు ఉన్నాయని వాటిని పరిష్కరించు కోవాలన్నారు. ఇరు పార్టీల ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ పాయకరావుపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు యనమల కృష్ణుడు మాట్లాడుతూ పాయకరావుపేట కంచుకోటగా ఉన్న టిడిపికి, జనసేన కలిస్తే ఎన్నికల్లో తిరుగుండదని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు అధ్యక్షత వహించిన సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, నాయకులు లాలం కాశీనాయుడు, కొప్పిశెట్టి వెంకటేష్, యేజర్ల వినోద్‌రాజు, అమలకంటి అబద్ధం, జానకి శ్రీను, పెదిరెడ్డి శ్రీను, చిక్కాల శ్రీను, వంకా రమణ, చించలపు ప్రదీప్, మల్లపురెడ్డి రమాకుమారి, అంగూరి లక్ష్మీశివకుమారి, పెద్దాడ వెంకటరమణ, గెడ్డం కన్నబాబు, గెడ్డం చైతన్య, నారపురెడ్డి పద్మావతి, పులగపూరి అప్పలనర్స, మాకినీడు చిట్టిబాబు, ఆకేటి గోవిందరావు, పేకేటి రాజారావు, సంజయ్, జగ్గన్నదొర, ఆచంట దొర, దేవవరపు రఘు, కట్టా దొర తదితరులు పాల్గొన్నారు.

వైవి సుబ్బారెడ్డిని కలిసిన ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి: విశాఖ నగరానికి విచ్చేసిన విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డిని విశాఖ విమానాశ్రయంలో జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు మర్యాదపూర్వకంగా కలిసారు. కార్పొరేటరుతో పాటు 95వ వార్డు సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్, బొద్దు దేముడుబాబు, సదాశివుని రవితేజ పాల్గొన్నారు.

ఆదివాసీలకు ప్రత్యేక స్వయం పాలనాధికారం కావాలి

విశాలాంధ్ర - చింతపల్లి: ఆదివాసీలకు ప్రత్యేక స్వయం పాలనాధికారం ఉంటేనే ఆదివాసీల బతుకులు మారతాయని దండకారణ్య విమోచన సమితి వ్యవస్థాపకుడు చెండా ఏలియా అన్నారు. బిర్సా ముండా 149వ జయంతిని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. దండకారణ్య విమోచన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. దండకారణ్య విమోచన సమితి గౌరవ అధ్యక్షులు డాక్టర్ జగ్ర అప్పారావు, ముఖ్య సలహాదారు డాక్టర్ చెండా కేశవరావు, దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్ష ఉపాధ్యక్షులు ఎస్.మాణిక్యం, పి.పురుషోత్తం, ముఖ్య కార్యదర్శి ఎల్‌బీ కామేశ్వరరావు తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏలియా మాట్లాడుతూ ఆదివాసీలకు స్వయంపాలన అధికారం ఇచ్చినప్పుడు, వారి ప్రాంతాన్ని వారు పాలించుకున్నప్పుడు మాత్రమే ఆదివాసీలే గాక ఆదివాసి ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర అధ్యక్షులు రంజిత్ కుమార్, జిల్లా అధ్యక్షులు కొండపల్లి కాంతారావు, రాష్ట్ర నాయకులు జాన్ బాబు, కోఆర్డినేటర్ కుదుముల శేఖర్, జిల్లా ముఖ్య కార్యదర్శి కోదా ఆనంద్, మహిళా నాయకురాళ్లు కవడం కాసులమ్మ, కాగి వెంకయ్యమ్మ, సమన్వయకర్త వి బాలకృష్ణ పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో వైసీపీదే విజయం: వైవీ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - మధురవాడ: ఎన్ని పార్టీలు కలిసి పోటీ చేసినా రానున్న ఎన్నికల్లో వైసీపీదే విజయం అని ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి అన్నారు. రెండవ విడత సామాజిక సాధికార యాత్ర షెడ్యూల్‌ని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 175 నియోజకవర్గాల్లో ఈ నెల 30 వరకు రెండో విడత బస్సు యాత్ర జరగనుందన్నారు. నవంబర్ 16 రాజాం, 18 విశాఖ తూర్పు, 20 ఎలమంచిలి, 21 పాతపట్నం, 22 విశాఖ దక్షిణం, 23 బొబ్బిలి, 24 పాలకొండ, 25 పెందుర్తి, 27 ఎచ్చర్ల, 28 నెల్లిమర్ల, 29 కురుపాం, 30 అరకులోయలో జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్ కుమార్, శాసనమండలి సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కళ్యాణి, జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, సమన్వయకర్త కేకే రాజు, ఉపాధ్యక్షులు దామ సుబ్బారావు, కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, అంబేద్కర్ యూనివర్సిటీ పాలక మండలి సభ్యురాలు పేడాడ రమణికుమారి, ద్రోణంరాజు శ్రీవాత్సవ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెలలో ప్రారంభిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సాల్మన్ ఆరోక్య రాజ్ తెలిపారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంయుక్త కార్యదర్శి సాల్మన్ ఆరోక్య రాజ్ జిల్లా కలెక్టర్ డా ఎ.మల్లికార్జునతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జనవరి 26వ తేదీ వరకు జరుగుతుందని అన్నారు. వివిధ పథకాల కింద అర్హులై ఉండి ప్రయోజనం పొందని వారిని గుర్తించి వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ ఎం.పోలి నాయుడు, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాసరావు, డీఎల్‌డీఓ పూర్ణిమా దేవి పాల్గొన్నారు.

గవర్నర్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - అనంతగిరి: మన్యం ప్రాంతంలో బుధవారం పర్యటించిన గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు త్రైడ జంగిల్ బెల్స్‌లో మండల అధికారులు ఘన స్వాగతం పలికారు. కొద్దిసేపు అక్కడ ఆగిన గవర్నర్‌కు తహశీల్దార్ రంబయి, ఆర్ఐ శంకర్రావు, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన అరకులోయకు ప్రయాణమయ్యారు.

బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలాసన్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాల వల్ల పిల్లల్లో ఉత్సాహం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

లివిటిపుట్‌లో 'పల్లె నిద్ర'

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: జగనన్న మళ్లీ సీఎం ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా మండల వైసీపీ నాయకులు స్థానిక పోతంగి పంచాయతీ లివిటిపుట్ గ్రామంలో మంగళవారం రాత్రి పల్లె నిద్ర నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సర్పంచ్ వి.వెంకట్రావు, వైస్ సర్పంచ్ జగ్గు నాయుడు, వైసీపీ మండల అధ్యక్షుడు చిక్కుడు మల్లేశ్వరరావు, గణపతి, వినోద్, మండల సీనియర్ నాయకులు సింహాచలం, కృష్ణారావు, శ్రీరాములు, వార్డు మెంబర్ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ స్టూడియో ప్రారంభం

విశాలాంధ్ర - భీమిలి: జీవీఎంసీ 2వ వార్డు తగరపువలస ఆదర్శనగర్ రాజా హాస్పటల్ వద్ద ఫిట్‌నెస్ స్టూడియోని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కాసేపు జిమ్ చేశారు. వారితో పాటు సీనియర్ వైసీపీ నాయకులు దాట్ల పెదబాబు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, 2వ వార్డు ఇన్‌చార్జి శిల్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శిలు జీరు వెంకటరెడ్డి, మద్దిల రమణ, వైస్ ఎంపిపి బోని బంగారు నాయుడు, కొప్పల రమేష్, గాడు వెంకట నారాయణ, శిల్ల వంశీ రెడ్డి, కంచుబోయిన వెంకటరావు, జగన్నాథ ఏళ్ళాజి, చెట్ల నర్సింగ్, చెట్ల శ్రీను పాల్గొన్నారు.

రోగులకు పాలు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని గుడివాడ మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు నల్లపరాజు వెంకటరాజు పుట్టినరోజు సందర్భంగా రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. బుధవారం మండలంలో పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుర్రం రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. గుడివాడ గ్రామంలో సాయిబాబా సన్నిధిలోని 30 మంది వికలాంగులు వృద్ధులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్లెల బుజ్జి, టీడీపీ నాయకులు బండి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాలోత్సవాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉక్కునగరం అంబేద్కర్ కళాక్షేత్రంలో డిసెంబర్ 1, 2 తేదీలలో జరిగే బాలోత్సవాన్ని జయప్రదం చేయాలని 78వ వార్డు కార్పొరేటర్ డా. బి.గంగారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఉక్కునగరం సి భవన్‌లో ఆవిష్కరించారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో జరిగే ఈ పోటీలలో అన్ని ప్రభుత్వ, మున్సిపల్, ప్రైవేట్, ఎయిడెడ్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్ఎన్ మూర్తి, కే.సుశీల, ఆర్.నరసింహ, కె.వి.ప్రసాద్, జే.నూకరాజు, టి.చిరంజీవి, ఎస్.సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

కోరమండల్ మెడికల్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - మల్కాపురం: గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 58వ వార్డ్ నందు శాంతి నగర్‌లో నూతన కోరమండల్ మెడికల్ సెంటర్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ జగదీశ్వరరావు, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ మీడియా ఆఫీసర్ నాగేశ్వరరావు, వార్డ్ కార్పొరేటర్ గుళివిందల లావణ్య, వార్డ్ అధ్యక్షులు కృష్ణ, పరిశ్రమ ప్రతినిధులు ఎం.జ్ఞానసుందర్, యూనిట్ హెడ్ ఆర్.శ్రీనివాస్‌రావు, డీజీఎం హెచ్ఆర్ జయ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

అనకాపల్లి జిల్లా చోడవరం మండలం మైచర్లపాలెంకు చెందిన నానుబిల్లి కనుకు నాయుడు కుమారుడు రామ కృష్ణకు చెందిన పాస్ పోర్ట్, నెంబరు ఎల్.655 2002 గలది పోయినది. గత నెల అనగా తే.26.10.2023దిన చోడవరం నుండి వెంకన్నపాలెం వెళుతుండగా బ్యాగ్‌తోబాటు విలువైన కాగితములు, పాస్‌పోర్ట్ పోయినది. దొరికిన వారు ఫోన్ నెంబర్ 9133244970లో అందజేయ ప్రార్థన.

వేధింపులు భరించలేక ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

విశాలాంధ్ర - పీఎం పాలెం: వేధింపులు భరించలేక ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన విశాఖలో చోటు చేసుకుంది. కొమ్మాది సాయిరాం కాలనీలో నివాసముంటున్న గుర్రం శ్రావణి తులసి (16) చైతన్య కాలేజీలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య సంఘటన స్థానికంగా తీవ్ర విషాదంగా మారింది. కొమ్మాది సాయిరాం కాలనీలో తన నివాసంలో బుధవారం తెల్లవారు జామున ఆత్మహత్య చేసుకుందని తల్లిదండ్రులు తెలిపారు. బంధువులు అబ్బాయి భరత్ అనే యువకుడు వేధింపులను భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భరత్ పరారీలో ఉండటంతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

బొగ్గు, బూడిద కాలుష్యం సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర - పరవాడ: బొగ్గు, బూడిద రవాణా వలన విడుదలవుతున్న కాలుష్య సమస్యను పరిష్కరించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు జిల్లా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టిని కోరారు. బుధవారం వెన్నెలపాలెంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన వినతి పత్రం అందజేసారు. ఎన్టీపీసీని ఫ్లైయాష్‌ను రైల్ కారిడార్ ద్వారా తరలించేలా చూడాలన్నారు. నివాస గ్రామాల మీదుగా బొగ్గు, ఫ్లైయాస్ బూడిద రవాణాతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. పరిమితికి మించిన సామర్థ్యంతో రేయిం భవళ్లు రాకపోకలు సాగిస్తున్న భారీ వాహనాలతో రహదారులు కూడా బాగా దెబ్బతింటున్నాయని, ఈ సమస్యపై కొన్నేళ్లుగా మొరపెట్టుకుంటున్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని ఆవేధన వ్యక్తం చేసారు. .రైలు కారిడార్ నిర్మించుకునే వరకు బొగ్గు,ఫ్లై యాష్ రవాణాతో తీవ్ర కాలుష్యానికి గురవుతున్న పరిసర గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి నెలకు పది వేలు చెల్లించాలని కోరారు,

పాడి పశువుల పెంపకంతో ఆర్థిక తోడ్పాటు

విశాలాంధ్ర - హుకుంపేట: పాడి పశువుల పెంపకంతో ఆర్థిక తోడ్పా టు కలుగుతుందని పశువు వైద్యాధికారి డాక్టర్ వరప్రసాద్ అన్నారు. బుధవారం బాకూరు పంచాయతీ కేంద్రంతోపాటు కోటగుమ్మం గ్రామం లో ఆ శాఖ నిర్వహించిన పశు విజ్ఞాన బడీ కార్యక్రమం లో ఆయన గిరి రైతులతో మాట్లాడుతూ పాడి పశు వులు, మేకలు, కోళ్ల పెంపకం వలన ఆర్థికంగా మంచి లాభాలు

ఉంటుందని పేర్కొన్నారు. ఇన్సూ రెన్స్ చేసి ఉండి మరణిస్తే ప్రభుత్వం నుండి ఒక్కో మేకకి 15 వేల రూపా యలు ఇన్సూరెన్స్ ఇస్తుందని అన్నారు. సుమారుగా 300 కోళ్లకు వ్యాక్సిన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక సహాయకులు దొన్ను, బాలన్న, బుజ్జిబాబు, సోమ, సన్యాసిరాజు, శేఖర్, సునీల్, పద్మ, సౌదమిని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత నైపుణ్య శిక్షణలో చేరాలి

విశాలాంధ్ర - జీకేవీధి: నిరుద్యోగ యువత నైపుణ్య శిక్షణలో చేరి భవిష్యత్ బంగారం బాటలు వేసుకోవాలని జికేవీధి సిఐ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ సివిక్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.

విశాఖపట్నంలోని స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌లో అల్లూరి జిల్లా నిరుద్యోగ గిరిజన యువతకు ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనం సర్వీస్ టెక్నీషియన్ 70 రోజుల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దీనికి పదో తరగతి తప్పనిసరిగా పాస్ అయి ఉండాలన్నారు. ఆఫీస్ అసిస్టెంట్ శిక్షణ 40 రోజులు ఇస్తున్నారని, దీనికి ఇంటర్ పాసైన యువత అర్హులన్నారు. డిసెంబరు మొదటి వారం నుంచి దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు బ్యాచ్ ట్రైనింగ్‌లో చేరడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గానీ, లేక మహిళా పోలీస్‌లను గానీ సంప్రదించాలన్నారు.

పేదల సంక్షేమం సీఎం లక్ష్యం

విశాలాంధ్ర - కోటవురట్ల: పేదవారందరికీ సంక్షేమం అభివృద్ధి అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అనకాపల్లి ఎంపీ సత్యవతి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే గొల్ల బాబురావు తో కలిసి ఆమె కైలాసపట్నం గ్రామంలో వైసిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో చేపట్టిన జగనన్న కాలనీలా ఇళ్ల నిర్మాణాలు పరిశీలించి, లబ్ధిదారుడు నిర్మించుకున్న గృహాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పేద ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డతో పాటు అన్ని రంగాల్లో వారు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే బాబురావు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ద్వారానే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందగలరన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్, పాయకరావుపేట వైసిపి సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, జెడ్పిటిసి ఉమాదేవి, వైసిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైల రమేష్, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - వి.మాడుగుల: గ్రంథాలయాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని మాడుగుల సర్పంచ్ యడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు కోరారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మాడుగుల శాఖా గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్.నాయుడు, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాంబిల్లి: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రాంబిల్లి మండలంలో దిమిలిలో గల స్థానిక గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ అధికారిణి యస్.శకుంతలాదేవి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిమిలి ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు తిరుపతిరావు, సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో సీనియర్స్, జూనియర్స్ విభాగంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు గ్రంథాలయ ఉద్యమాలు చేసి గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగణి సభ్యులు చిక్కాల శ్రీనివాసరావు, కేసనకుర్తి సత్తిబాబు, గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు, గ్రంథాలయ కమిటీ సభ్యులు ఆర్.వి.రత్నం, తేజోమూర్తుల వెంకటేశ్వరరావు, ఎన్.టి.సీతారామయ్య పాల్గొన్నారు.

బిర్సాముండాకు ఘన నివాళి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ఆదివాసీ ఉద్యమ నేత స్వర్గీయ బిర్సా ముండాకు ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ కమిటీ ఘన నివాళులు అర్పించింది. బుధవారం ఫెడరేషన్ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలో స్వర్గీయ బిర్సా ముండా 149 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్టీల్ వై.ఎస్.అర్ టి.యూసి ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప, ఆదివాసీ నేతలు డి. రమేష్, కుంజా బిక్షమయ్య పాల్గొన్నారు.

జీకేవీధి: జీకేవీధి మండలం రింతాడ పంచాయతీ ఏబులం కుమ్మర వీధి గ్రామంలో భగవాన్ బిర్సా ముండా 149వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు బిర్సాముండా చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెల్లవారు వెనక్కి పోవాలి మన రాజ్యం రావాలనే నినాదంతో

బ్రిటిష్ పాలకులతో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వంతల టిష్ బాబు, కొర్రా జోగిరాజు, గొల్లూరి శ్రీరాములు, కొర్రా చిరంజీవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సాగరతీరంలో క్రీడోత్సాహం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ సాగర తీరంలో వరల్డ్ కప్ క్రికెట్ సెమీఫైనల్ మ్యాచ్ సందడితో నగరం కళకళలాడింది. క్రికెట్ క్రీడాభిమానులు కోసం బీచ్ రోడ్లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ స్క్రీన్ ఏర్పాటు చేయడంతో వేలాది మంది క్రీడా అభిమానులు మ్యాచ్‌ను ఆసక్తిగా తిలకించారు. టీమిండియా బ్యాటింగ్ క్రీడాభిమానంలో తీవ్ర ఉత్సాహం నింపింది. వన్డే వరల్డ్ కప్ సెమీఫైనల్లో టీమిండియా చెలరేగింది. వాంఖడేలో బుధవారం న్యూజిలాండ్ లో 50 ఓవర్లలో 397/4 భారీ స్కోరు సాధించింది. భారత బ్యాటర్లలో కోహ్లి (117), శ్రేయస్ అయ్యర్ (105) సెంచరీలు చేయగా, శుబ్మన్ గిల్ (80), రోహిత్ శర్మ (47) ఆకట్టుకున్నారు. ప్రస్తుతం న్యూజిలాండ్ ముందు 398 పరుగుల లక్ష్యం ఉంది.

గిరిజనులకు మెరుగైన వైద్యమే లక్ష్యం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల వైసీపీ నాయకులు చెప్పారు. మండలంలోని గుంటసీమ పంచాయతీ కేంద్రంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా సుభిక్షంగా ఉండాలన్న ఆకాంక్షతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టాలని వారు చెప్పారు. వైద్యాధికారి రాంబాబును దుస్సాలతో వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఆనందరావు, వైసిపి మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు, వైసీపీ సీనియర్ నాయకులు సింహాచలం, కృష్ణారావు, గణపతి, వినోద్, సిబ్బంది ఎం పి హెచ్ ఓ సౌరి, హెల్త్ అసిస్టెంట్లు ప్రభాకర్‌రావు, సంజీవరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుర్మార్గ పాలనకు రాజకీయ సమాధి కట్టాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న దుర్మార్గ పాలనకు శాశ్వత రాజకీయ సమాధి కట్టాలని అందుకు జనసేన, టిడిపి కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయాలని టీడీపీ నాయకులు, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన టిడిపి ,జనసేన సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెండు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్న సమావేశాన్ని టిడిపి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్తలు వీలా గోవింద సత్యనారాయణ, పరుచూరి భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ రాష్ట్రంలో అన్యాయ, అరాచక, సైకో పాలన సాగుతుందని ప్రశ్నించిన ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ అక్రమ కేసులతో భయపెడుతున్నారని మండిపడ్డారు. చిన్నచిన్న విభేదాలను లోపాలను పక్కనపెట్టి రెండు పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తే వచ్చేది టిడిపి, జనసేన ప్రభుత్వమే అని అన్నారు. వీలా గోవింద సత్యనారాయణ, పరుచూరి భాస్కర్ రావులు మాట్లాడుతూ మంత్రి అమర్నాథ్ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి అక్రమ సంపాదనపైనే దృష్టిసారించారని ఆరోపించారు. ఇదిలా ఉండగా జనసేనలో దూలం గోపి, తాడి రామకృష్ణ, మల్ల శ్రీను తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో పరుచూరి వర్గం అవకాశం ఇచ్చేది లేదంటూ తేల్చి చెప్పారు. దీనివల్ల సమావేశంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. జనసేనలో రెండు వర్గాలు కొట్టుకునే స్థాయి వరకు వెళ్లాయి. పెద్దల జోక్యం చేసుకొని గొడవను సద్దుమణిగించారు. సమావేశంలో ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

140 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - నర్సీపట్నం: అక్రమంగా తరలిస్తున్న 140 కిలోల గంజాయి మాటు వేసి పట్టుకున్నామని ఈ ఘటనలో నలుగురిని అరెస్టు చేశామని, వారి వద్ద నుంచి 3వేల రూపాయలు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఏఎస్పి అది రాజ్ సింగ్ రాణా విలేకరులకు తెలిపారు. బుధవారం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన నెల్లిమెట్ల జంక్షన్ ల పొట్నూరి రాము ఇటుకుల బట్టీ దగ్గర వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కేరళ రిజిస్ట్రేషన్ కు చెందిన కెఎల్ 29 వి 28 97 నెంబర్ గల బెలినో కారులో చింతపల్లి నుంచి నర్సీపట్నం వైపు వస్తున్న కారులో 140 కేజీలు గంజాయి దొరికిందన్నారు. పట్టు పడిన గంజాయి విలువ 2,80,000 ఈ పరిసర ప్రాంతాల్లో ఉంటుందని, ఈ గంజాయి కేరళ ప్రాంతానికి తరలిస్తున్నారని అక్కడ దీని విలువ 14 నుంచి 15 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనలో కేరళ రాష్ట్రానికి చెందిన అరుణ్ (27), రేంజూ(42), ఆనందు (23) గూడెం కొత్త వీధి మండలం దారకొండ చిన్న గంగవరం గ్రామానికి చెందిన కుర్ర అర్జున్ లను అరెస్ట్ చేయగా మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడన్నారు. ప్రతిభ కనబరిచిన సిబ్బందినీ ఏఎస్పీ రాణా అభినందించారు.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా జగన్ పరిపాలన

జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ చిక్కాల రామారావు

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను ఎగరవేశారు. సంక్షేమ పథకాల అమలు బోర్డును ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో చిక్కాల రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు జరుగుతున్న పథకాలు ఇతర రాష్ట్రాల్లో అమలు జరగడం లేదని తెలిపారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, రాష్ట్ర మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ చొడిపిల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ కోడా కోటేశ్వరరావు, ఎంపీటీసీ కొంతం నరేష్, యజ్జల సత్యనారాయణ, టి.అవతారం రాజు, దేవవరపు వెంకటేశ్వరరావు, నీలాపు బాలకృష్ణారెడ్డి, నీలాపు చిరంజీవి రెడ్డి, బత్తిన త్రిమూర్తులు, బోడపాటి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనతోనే బాల్య వివాహాల నిర్మూలన

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: చట్టాలపై అవగాహన ద్వారానే సమాజంలో జరిగే బాల్య వివాహాలను అరికట్టగలమని, ప్రతి ఒక్కరూ తప్పకుండా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ పేర్కొన్నారు. బాల్య వివాహాల నివారణపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయస్సు నిర్ధారణ పత్రాలు ఉంటేనే పెళ్లికి అర్హులని, దీనిపై అధికారులు విరివిగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని, ఒక వేళ బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం బాలల హక్కులకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో డి.ఎల్.ఎస్.ఎ. జిల్లా కార్యదర్శి, న్యాయమూర్తి ఎమ్.వి. శేషమ్మ, డీఆర్వో కె. మోహన్ కుమార్, డీఎల్డీవో పూర్ణిమా దేవి, ఐసీడీఎస్ పీడీ వెంకటేశ్వరి, డీఈవో చంద్రకళ, ఎన్జీఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గీతం బిజినెస్ స్కూల్ డీన్‌గా ప్రొఫెసర్ రాజా పప్పు

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో గల వాణిజ్య విద్యాలయాలకు (బిజినెస్ స్కూల్) డీన్‌గా ప్రముఖ అంతర్జాతీయ నిపుణుడు ప్రొఫెసర్ రాజా పి.పప్పు నియమితులయ్యారు. యు.కె.లోని ఆస్టన్ విశ్వవిద్యాలయం నుంచి ఎంబిఎతో పాటు పిహెచ్‌డి అవార్డు అందుకున్న ప్రొఫెసర్ రాజా పి.పప్పు జాన్ ఫ్లడ్ టెలికమ్యూనికేషన్ అవార్డుతో పాటు ఆస్టన్ విశ్వవిద్యాలయం 50వ వార్షికోత్సవ అవార్డును స్వీకరించారు. ఎంటర్‌ప్రెన్యూర్ షిప్‌తో పాటు సర్క్యులర్ ఎకానమీలో నిపుణులు అయిన ప్రొఫెసర్ రాజా పిపప్పు లండన్ కేంద్రంగా గల స్కిల్‌యాన్‌టిక్ సంస్థకు సహ వ్యవస్థాపకుడిగా, డైరక్టర్‌గా వ్యవహరించారు. బ్రిటీష్ మాజీ ప్రధాని థెరస్సామే, సర్ మాల్కమ్ గ్రాంట్‌లతో కలసి పనిచేసిన అనుభవం గల ప్రొఫెసర్ రాజా పి.పప్పు గత కొద్ది సంవత్సరాలుగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాయం రీసెర్చి అండ్ డవలప్‌మెంట్ కేంద్రం డైరక్టర్‌గా వ్యవహరిస్తూ పలు భారీ పరిశోధనా ప్రాజెక్టులను భారత శాస్త్ర సాంకేతిక విభాగం నుంచి సాధించడంలో కృషి చేశారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్‌గా బోధన, పరిశోధనలకు ప్రాధాన్యతను ఇవ్వడంతో పాటు పరిశ్రమలతో మెరుగైన సంబంధాలకు కృషి చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఆర్జేడీ జ్యోతి కుమారి

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని దార్లపూడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ఉన్నత పాఠశాలలను విద్య శాఖ ఆర్‌జెడి జ్యోతి కుమారి తనిఖీ చేశారు. పాఠశాలల్లో అభ్యాసం, వర్క బుక్ తదితర వాటిపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు అప్పారావు, ఎఎస్ఎన్ఎ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ధర్మశాస్త్ర సేవా పీఠంలో నిత్యాన్నదానం

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం మద్ది గ్రామంలో స్థానిక ఎంపీపీ కే.రాంబాబు ఆధ్వర్యంలో శ్రీ ధర్మశాస్త్ర సేవాపీఠం దీక్షాపరులకు నిత్య అన్నదానం కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. దీక్షనే పెట్టిన స్వాములకు మాలలో ఉన్న అన్ని రోజులు నిత్య అన్నదానం చేయబడినని ఆయన అన్నారు. కార్యక్రమంలో భీమిలి ఎంపీపీ వాసురాజు, వైసీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, మద్ది సర్పంచ్ బుగత సన్యాసమ్మ, సత్యనారాయణ, నాయకులు గాదు శ్రీను పాల్గొన్నారు.

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన దొంగతనం



విశాలాంధ్ర - గోపాలపట్నం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి తొలి పావంచా వద్ద జరిగిన దొంగతనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం సాయంత్రం దేవస్థానంలో ప్రైవేట్ సంస్థ సెక్యూరిటీ గార్డ్ హుండీలో చేయి పెట్టి దొంగతనం చేస్తున్నట్టు ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తి ఎవరో వీడియో తీసి అధికారులకు పంపినట్లు తెలిసింది. వీడియో ఆధారంగా పరిపాలన విభాగం ఏఈఓ నరసింహరాజు గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి తమదైన శైలిలో దర్యాప్తు చేస్తున్నారు.

డిసెంబర్ 10న శ్రీనివాస కల్యాణం

విశాలాంధ్ర - చోడవరం: శ్రీ వేద నారాయణ ఆశ్రమం మరియు శ్రీ శ్రీనివాస మహా శరణాగతి మండలి సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 10న చోడవరం ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్‌లో శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు కళ్యాణానికి సంబంధించిన కరపత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ పి.ఎస్.పేట శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ఆవరణలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ కేశవ దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ సుదర్శనం సీతారామాచార్యులు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, ఎంపీటీసీ పుట్రేవు శ్యామ్ ప్రసాద్, వేదనారాయణ ఆశ్రమం సభ్యులు, శ్రీ శ్రీనివాస మహా శరణాగతి మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఇందుకూరులో వీధి రోడ్లకు మహర్దశ

విశాలాంధ్ర - దేవీపట్నం: మండలంలోని ఇందుకూరు పంచా యతీలోని ఇందుకూరు ఎం.రావిలంక, లోతుపాలెం, కొత్తవీధి, చాపరాలపల్లి గ్రామాల్లో వీధి రోడ్లకు మహర్దశ పట్టింది. సుమారు నలభై లక్షల రూపాయల నిధులతో వీధి రోడ్లు నిర్మించేందుకు బుధవారం ఎంపిపి కుంజం మురళి, ఎస్‌విఎస్ కన్వీనర్ కందుల బాబ్జీ, వైస్ ఎంపిపి గారపాటి మురళి, జెడ్పిటీసి శీర్షం సత్యవేణి, పెద్దబ్బులు ఆధ్వర్యంలో సర్పంచ్ కోసు లక్ష్మణ్ దొర శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర-గోపాలపట్నం: విశాఖపట్టణం అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, డీసీపీ ఆనందరెడ్డి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ఆత్మీయ వీడ్కోలు పలికారు.అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు మండలంలో పర్యటన ముగించుకొని తిరుగుపయణమైన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు విశాఖలో ఆత్మీయ వీడ్కోలు లభించింది. అరకు మండల పర్యటన అనంతరం బుధవారం సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా ఆయన విశాఖపట్టణం విమానాశ్రయం చేరుకున్నారు.హైదరాబాద్ వెళ్లారు.

వైసీపీ పాలనలో ప్రతి ఇంటా సంక్షేమం

విశాలాంధ్ర - చింతపల్లి: వైకాపా అధికారం చేపట్టిన గడచిన నాలుగున్నరేళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట మా నమ్మకం నువ్వే జగనన్న అనే రీతిలో వైకాపా ప్రభుత్వం పరిపాలన సాగించిందని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి ఆధ్వర్యంలో మండలంలోని అన్నవరం పంచాయతీ లో మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్థానిక సచివాలయం వద్ద మా నమ్మకం నువ్వే జగనన్న అనే సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గృహసారథులు, కన్వీనర్ లు, వైకాపా నాయకులు మంజు, మల్లేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనుషులు కలిసారు.. మనసులు కలిసేనా...?

- జెండాలు ఒకటైనా ... ఎజెండా ఒకటౌనా ?

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఎడమొఖం, పెడమొఖంగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలు, నాయకులు కలిసారు. మనుషులు కలిసారు కానీ మనసులు కలిసేనా అన్న ప్రశ్న అందరిలోనూ ఉంది. సమావేశంకు సంబంధించి దారి పొడవునా తెలుగుదేశం, జనసేన జెండాలు కలిసి కట్టారు. అయితే ఇరువురి జెండాలు ఒకటైనా...వీరిరువురి ఎజెండా ఒకటౌనా అనే ప్రశ్న ప్రశ్నగానే మిగిలింది. తెలుగుదేశం, జనసేన పార్టీల అధిష్టానాల ఆదేశాల మేరకు రెండు పార్టీల నాయకులు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు సమావేశం పాయకరావుపేటలో జరిగింది. సమావేశంలో మనసులో ఎలా ఉన్నప్పటికీ ప్రతీ ఒక్కరి నోటా టిక్కెట్టు ఎవరికి ఇచ్చినా కష్టపడి పనిచేయాలంటూ ప్రసంగించారు. గతంలో పొత్తులో టిడిపి తరుపున వంగలపూడి అనితకు టిక్కెట్టు ఇస్తే తాము ఎన్నికల్లో సహకరించేది లేదని జనసేన నాయకులు గెడ్డం బుజ్జి బహిరంగంగానే ప్రస్తావించారు. ఎన్నికల కష్టపడి గెలిపిస్తే ఎన్నికల తర్వాత తమను పక్కన పెట్టారని, తనపై రేప్ కేసు పెట్టించారని, భూములపై సిట్‌కు ఫిర్యాదు చేశారని తనను ఇన్ని ఇబ్బందులు పెట్టిన అనితకు టిక్కెట్టు ఇస్తే ఓడించి తీరుతామని గంటా పథంగా చెప్పుకొచ్చారు. అంతేగాక పొత్తులో జనసేన పార్టీకి టిక్కెట్టు ఇవ్వాలని అధిష్టానాన్ని కోరతామని ప్రకటించారు. ప్రస్తుతం గెడ్డం బుజ్జికి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన క్రమంలో ఇక్కడ జరిగిన సమన్వయ కమిటి సమావేశంలో సామరస్యంగానే స్పందించారు. గతంలో అంశాలు జనసేన నాయకులు లేవనెత్తకుండా గెడ్డం బుజ్జి జాగ్రత్తలు తీసుకున్నారు. అంతేగాక అధిస్టానం ఎవరికి టిక్కెట్టు ఇస్తే వారికి రెండు పార్టీలు కష్టపడి పనిచేయాలని అందరూ ముక్తకంఠంతో ప్రసంగించారు. అయితే సమావేశంలో మనుషులంతా కలిసారు కానీ మనసులు కలిసినట్లుగా కనిపించలేదు. ఇరు పార్టీలు జెండాలు కలిసినా ఎవరి ఎజెండా వారిదే అన్నట్టుగా

ఉంది. ఇరుపార్టీలు వారివారి ఎజెండా ప్రకారం ఆపార్టీకి పాయకరావుపేట నియోజకవర్గం టిక్కెట్టు ఇవ్వాలని కోరతామని చెప్పకనే చెప్పుకొచ్చారు. పొత్తులో ఇక్కడ టిక్కెట్టు ఖరారైన తర్వాత కూడా టిక్కెట్టు దక్కించుకున్న పార్టీకి పొత్తులో ఉన్న మరో పార్టీ ఎంతవరకు సహకరిస్తారని వేచి చూడాల్సి ఉంది. తెలుగుదేశం పార్టీ నుండి టిక్కెట్టు ఆశిస్తున్న వారిలో వంగలపూడి అనిత ఒక్కరే కనిపిస్తున్నారు. కానీ జనసేన పార్టీకి టిక్కెట్టు ఆశిస్తున్న వారు ఎక్కువే ఉన్నారు. వీరిలో కలిసి పనిచేయాలని చెప్పేవారు టిక్కెట్టు ఖరారు అయిన తర్వాత నియోజకవర్గంలో అడుగు పెడతారా అని సందేహాలు లేకపోలేదు.

హౌసింగ్ డిడిల కుంభకోణంపై విచారణ జరపాలి

జన సేన నేత మూగి శ్రీనివాస రావు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఇల్లు లని నిరుపేదలకు ఇల్లు ఇస్తామని డీడీలు కట్టించుకున్న వైసిపి సర్కార్ అవినీతికి పాల్పడిందని, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసు పల్లి గణేష్ కుమార్ కనుసనల్లోనే హౌసింగ్ డిడి కుంభకోణం జరిగిందని జన సేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మూగి శ్రీనివాస రావు ఆరోపించారు. డాబా గార్డెన్స్‌లో గల జన సేన పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది రాష్ట్ర స్థాయి సమస్య అన్నారు. పార్టీ నేతలు తెలుగు లక్ష్మి, అర్జున్ సమస్య పై పోరాటం చేస్తున్నారు. దక్షిణ నియోజక వర్గంలో హౌసింగ్ డి డి కుంభకోణం జరుగుతుంది అన్నారు. 2014, 2019 ఎన్నికల సమయంలో అన్ని వార్డుల నుంచి ప్రజలు చేత ఇళ్ళ కోసం ఎమ్మెల్యే డిడిలు తీయించారు. కానీ, 2023 లో కూడా పక్కా ఇళ్ళు ఇవ్వలేదు అని వాపోయారు. రూ. 500, రూ. 12,500, 25వేలు, రూ.లక్ష వంతున డిడిలు చెల్లించారు. అని గుర్తు చేశారు. వైసీపీ కార్య కర్తలకు మాత్రమే టౌన్ కొత్త రోడ్డు దరి సీ హార్స్ జంక్షన్ లో పక్కా ఇళు కేటాయించారు. నియోజక వర్గంలో వంద మంది వరకు పేద, మధ్య తరగతి ప్రజలు డిడిలు తీశారు. బాధితులు ఇళ్ళ కోసం ఎమ్మెల్యే ప్రజా దర్బార్ లో ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరించడం అన్యాయం అన్నారు. ఎమ్మెల్యే మిగిలిన కుంభకోణం కేసులు కూడా బయట తీసుకు వస్తాను అని పేర్కొ న్నారు. ఐదేళు గడిచిన ఇళ్లు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారు అన్నారు.ఎమ్మెల్యే వాసుపల్లి ఇళ్ళ సమస్య పై వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో బహిరంగ చర్చకు రావాలి అని సవాల్ చేశారు.బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాము అన్నారు. వైసీపీ గద్దె దించి ఇక్కడ జన సేన జెండా ఎగురేసి సత్తా చాటతాం అన్నారు.దక్షిణ నియోజక వర్గం అభివృద్ధి పై స్వేత పత్రం విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. ఇంకా ఇళ్లు రాని బాధితులు వుంటే జన సేనను సంప్ర దించాలి అని ఆయన కోరారు. 32 వార్డు నేత తెలుగు అర్జున్, మాట్లాడుతూ, డి డి వాపస్ తీసుకొని వారిని బెదిరిస్తున్నారు, సాటి మత్స్య కారులకు అన్యాయం చేస్తున్నారు అని మండి పడ్డారు. వీర మహిళ తెలుగు లక్ష్మి మాట్లాడుతూ, ఇళ్ళు కోసం అడిగితే 8 కేసులు పెట్టారు అని తెలిపారు. అయినా భయపడేది లేదు అన్నారు. ఈ మీడియా సమావేశంలో జన సేన నాయకులు ఎల్. సురేష్ కుమార్, జక్కా వాసుదేవ రావు, అంతోని శేఖర్, సంతోష్ కుమార్, పైడి రాజు, బాధితులు పాల్గొన్నారు.

నిరసన ప్రదర్శన....

అనంతరం జన సేన 32 వార్డు నేతలు తెలుగు లక్ష్మి, అర్జున్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. బాధితులు డాబా గార్డెన్స్ అంబేద్కర్ విగ్రహంకి వినతి పత్రం సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో జన సేన మత్స్య కారుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మూగి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, బాధితులకు ఇళ్ళు వచ్చే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

అక్రిడేషన్, వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చేలా జీవో సవరించాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం : జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల విషయంలో నిభందనలు సవరించి అక్రిడేషన్, వర్కింగ్ జర్నలిస్టు లందరికి న్యాయం జరిగేలా చూడాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు సిహెచ్బిఎల్ స్వామి, యూనియన్ నాయకులూ శాసన సభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్‌ని కలిసి వినతి పత్రం అంద జేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జీవోలో అంశాలను సవరించి అర్హులైన పాత్రికేయులకు న్యాయం చేయాలని కోరారు. అక్రిడేషన్ ప్రాతిపదికన ఇళ్ల స్థలాల కేటాయింపు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చిరకాలంగా పనిచేస్తున్న గిరిజనేతర పాత్రికేయులకు ఇళ్ల స్థలాల కేటాయింపు చేయడంలో 1/70 చట్టం ప్రకారం స్థానికంగా స్థలాలు ఇవ్వడం మిగిలి కుదరడం లేదని ఈ సమస్య పరిష్కారం చేయాలని కోరారు.

వారసత్వంగా గాని ఇతరత్రా కారణాలవల్ల సొంతిల్లు ఉంటే వారిని అనర్హుల్గా చేయడం గతంలో ఎప్పుడు జరగలేదనీ, ప్రస్తుత జీవంలో పేర్కొన్న ఈ నియమాన్ని పూర్తిగా ఎత్తి వేయాలని కోరారు ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు వారి సేవలకు తగిన గౌరవం ఇచ్చేందుకు వీలుగా జీవోలో సవరణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏపీ యూడబ్ల్యూజే యూనియన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సెక్రటరీ బాబ్జీ, జిల్లా ఉపాధ్యక్షుడు బి.సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు రాము, అప్పారావు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు రామకృష్ణ, సిహెచ్ స్వామి నాయుడు, కార్యవర్గ సభ్యులు ఓమ్మి మహేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ ప్రభాకర్,నర్సీపట్నం ఏరియా సెక్రటరీ శ్రీను, రాష్ట్ర నాయకులు సిహెచ్ బిఎల్ స్వామి, కిషోర్ చింతల యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

గీతం సౌజన్యంతో వైద్య శిబిరం

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 62వ వార్డ్, దుర్గా నగర్ (గ్రౌండ్స్), (మల్కా పురం) నందు ఎన్టీఆర్ సేవ సమితి మరియు కీర్తి శేషులు ఎంవివిఎస్ మూర్తి ట్రస్ట్ గీతం కాలేజీ వారి సౌజన్యం తో శ్రీ భారత్ ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గణబాబు పాల్గొని ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గీతం మెడికల్ కాలేజీ యొక్క వైద్య సేవలను అభినందించారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గల్లా చిన్న టీడీపీ వార్డ్ అధ్యక్షులు, సెక్రటరీ గీతం యూనివర్సిటీ వైద్య సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా రెవ.డా.పాల్‌రాజ్ 80వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఎటపాక : డా.పాల్ రాజ్ ఇంజినీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, వేమూరు మాజీ ఎమ్మెల్యే రెవ.డా.సతీష్ పాల్ రాజ్ సేవలు చిరస్మణీయమని పాల్ రాజ్ సతీమణి, కళాశాల వైస్ చైర్మన్ శ్యామలాదేవి, కళాశాల సెక్రెటరీ సి. హెచ్.జకరయ్య కొనియాడారు. డా.పాల్ రాజ్ 80వ జయంతి వేడుకలు బుధవారం ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.డా.పాల్ రాజ్ ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల సెక్రెటరీ సి.హెచ్.జకరయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెవ.డా.పాల్ రాజ్ విగ్రహానికి కళాశాల వైస్ చైర్మన్ శ్యామలాదేవి ,సెక్రెటరీ జకరయ్య ,ట్రెజరర్ విక్టోరియా ,డా.ఈర్విన్ ,డా.ఈర్విన్ సతీమణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ శ్యామలాదేవి ,కళాశాల సెక్రటరీ జకరయ్య కేక్ కట్ చేసి మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ,గిరిజనేతర విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించిన ఘనత ఒక్క డా.పాల్ రాజుకే సాధ్యమైందన్నారు. ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో దేశ విదేశాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హథిరాం మాట్లాడుతూ డా. సతీష్ పాల్ రాజ్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని, మంచివక్త, కవి, సినిమా రంగానికి సేవ చేశారు అంటూ సేవా గుణాన్ని, ఔన్నత్యాన్ని కొని యాడారు. అలాగే గుడ్ సమారిటన్ ఈ వాంజిలికల్ లూథరన్ చర్చ్, బ్రిలియంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ, అలీనా ఎడ్యుకేషనల్ సొసైటీ ఇంకా మరెన్నో సంస్థలు స్థాపించిన ఘనత ఒక్క డా.పాల్ రాజుకే దక్కుతుందన్నారు. డా.పాల్ రాజ్ ఇంజినీరింగ్ కళాశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ తాతతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కళాశాల ఉన్నతి కోసం అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హాథిరామ్, కళాశాల అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని తాళ్ల పాలెం శాఖా గ్రంధా లయం నందు 56వ గ్రంథాలయ వారో త్సవం లో భాగంగా రెండవ రోజు బుధవారం పుస్తక ప్రదర్శన, ధరావత్ సేకరణ, జూనియర్స్, సీనియర్స్ విభాగంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ముందుగా కో .ఎంపిటిసి సభ్యులు అద్దంకి సతీష్, సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం పిల్లలకు పోటీలు నిర్వహించారు. ధరావత్ కార్యక్రమంలో అద్దంకి సతీష్ మిత్రమండలి పదిమంది వంద రూపాయలు చొప్పున గ్రంథాలయ సభ్యత్వం తీసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాటుకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి కె. జగన్నాథం ఆధ్వర్యంలో జరిగింది.

చీడికాడ : 56వ జాతీయ గ్రంధాలయ వారో త్సవాలలో భాగంగా బుధవారం మండల కేంద్రం లోని గ్రంథాలయంలో గ్రంధాలయధికారిని ఎంఎస్ ఎల్ జోగేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలసాహిత్యం సివిల్స్ నవలలు పుస్తక ప్రదర్శన నిర్వహించారు.

పుచ్చల రెడీమేడ్ గార్మెంట్‌లో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర - కశింకోట : కశింకోట కనకమహాలక్ష్మి అర్సి ఎస్సీ రెల్లి కాలనీ వద్ద బుధవారం తెల్లవారు జామున కరెంటు షార్ట్ సర్క్యూట్తో షాపు దగ్ధమైంది. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ బుధవారం ఉదయం పరిశీలించారు. ప్రమాదం సంభవించిన వివరాలను షాపు యజమాని పుచ్చల ఈశ్వరరావు ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వేగి పవన్ కుమార్, దాడి అబిమానులు పాల్గొన్నారు.

గ్రంధాలయంలో పుస్తకాల ప్రదర్శన

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం రెండవ రోజు మండల కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంథాలయంలో పుస్తకాల ప్రదర్శన నిర్వహించారు. గ్రంధాల యంలోనున్న వివిధ రకాల కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కు సంబంధించిన పుస్తకాలతో పాటు వివిధ రకాల పుస్తకాలపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ వై.బి.వి.ఎస్. చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన దేవాలయాలు లాంటివని, బాగా కష్టపడి చదివే విద్యార్థులకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రతిరోజు విద్యార్థులు ఖాళీ సమయంలో గ్రంథాల యాలకు సందర్శించి విజ్ఞానం పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని ఎస్ సునీత, సిబ్బందికే సుబ్బారావు కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - పెందుర్తి : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పెందుర్తిలో ఘ నంగా జరుగుతున్నాయి. గ్రంధా లయ అధికారిని బత్తిన సూర్యకళ అద్వర్యంలో రెండవ రోజు పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపల్ మంతెనపద్మావతి రిబ్బన్ కటింగ్ తో కార్యక్రమాన్ని ప్రారం భించగా, స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్,గవర్నమెంట్ హై స్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు పాల్గొని పుస్తక ప్రదర్శనను తిలకించారుఅనంతరం సమరసత సేవ కార్యకర్త లు ఎల్ ఎస్ ఎన్ మూర్తి, దగ్గు దేవుడు గ్రంధాలయానికి పలుపుస్తకాలను విరాళంగా పుస్తక హుండీలో వేశారు. కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ పథకం శెట్టి భూలోకరావు కార్యదర్శి ఆదారి రామకృష్ణ సామాజిక సేవ కార్యకర్త కెవిఎస్ నరసింహారావు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ ...భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - మాకవరపాలెం : టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు మాక వరపాలెం సచివాలయంలో జోరందు కున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టీడీపీ మేనిఫెస్టో లో ఉన్న మహాశక్తి పథకం తల్లికి వందనం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు, 1500 నిరుద్యోగ భృతి 3000 పథకాలను మాజీ జడ్పిటిసి ఆర్ శేష్ కుమార్ ఉప సర్పంచ్ లాలం రాము ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో ని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బొలెం వెంకట సత్యనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా శర్మ, చింతకాయల శ్రీను పాల్గొన్నారు.

వైభవంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర - పెదగంట్యాడ : ట్వింకిల్ విద్యా నికేతన్‌లో బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ విద్యార్థులు అవార్డును ప్రధానం చేశారు. యువతలో మాధవ సేవతో పాటు మానవ సేవ పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు స్ఫూర్తి కలిగిస్తాయ్ అని ప్రిన్సిపాల్ మేడమ్ బి.శాంతి అన్నారు. ఇ కార్య క్రమానికి ముందు స్కూలు బాలబాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శ నలు బాగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బాల బాలికలు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయు రాళ్లు పాల్గొన్నారు .

18న మాకవరపాలెం మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - మాకవరపాలెం : ఈనెల 18వ తేదీన మాకవరపాలెం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీవో సీతామహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమావేశానికి ప్రతి ఒక్క ఉద్యోగి పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

మన ఊరిలో మన పోస్ట్ ఆఫీస్

విశాలాంధ్ర - అనందపురం : డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా గ్రామీణ ప్రాంతంలో పూర్తిస్థాయిలో అందరకు మన ఊరిలో మన పోస్ట్ ఆఫీస్ అందుబాటులో ఉండే విధంగా తపాలా సేవలు వినియోగిస్తామని సీనియర్ సూపరిండెంట్ పోస్ట్ ఆఫీస్ విశాఖపట్నం ఆర్ రాహుల్ ఐఏఎస్ తెలిపారు. మండలంలో ఆనందపురం తపాలా కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ఇండియన్ పోస్ట్ ఆఫీస్ స్కీములు ప్రతి ఊరిలో కూడా ఇంకా విస్తృతంగా సేవలు అందిస్తామని ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 2018 సంవత్సరం నుంచి పోస్ట్ ఆఫీస్ బ్యాంకింగ్ బ్యాంకింగ్ సేవలు ప్రారంభించడం జరిగిందని ఏటీఎం నెట్ బ్యాంకింగ్ మొబైల్ బ్యాంకింగ్ అనేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని రూరల్ లో ఉండే వారికి ఆర్థిక సంబంధమైన లావాదేవీలు మంచి పాలసీ పోస్ట్ ఆఫీస్ ద్వారా ఆధార్ సర్వీస్ మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం ఉంటుందని పోస్ట్ ఆఫీస్ పాస్పోర్ట్ కేంద్రాలు ఏర్పాటు, ప్రమాద బీమా పాలసీ 39 రూపాయలకు సంవత్సర కాలానికి భీమా దారుడికి 10 లక్షలు వరకు భీమా వర్తిస్తుందని, 2016 సంవత్సరంలో బ్యాంకింగ్ సర్వీసులను ప్రధాన మంత్రి మోడీ అందరికీ తెలిసే విధంగా పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రారం భించారని, తపాలలో అనేక రకాల పాలసీలు అందుబాటులో ఉంటాయని అందరూ ఉపయోగించు కోవాలని ప్రమాద బీమా పాలసీ ప్రారంభించి నేటికీ సంవత్సరం కాలం పూర్తయిందని అలాగే హౌసింగ్ పర్సనల్ లోన్స్ కూడా వ్యవసాయానికి సంబంధించి పరికరాలు పాలసీలు విశాఖపట్నం డివిజన్లో 60 నుండి 70 వరకు బ్రాంచ్ లు ఉన్నాయని, 1850 సంవత్సరం నుండి బ్రిటిష్ కాలం నుంచి పోస్ట్ ఆఫీస్ సేవలు అందుబాటులో ఉన్నాయని అలాగే సొంటియాము లో ఉన్నా ఆఫీస్ను సబ్ పోస్ట్ ఆఫీస్ గా మార్చి అనేక రకమైన సర్వీసులు పోస్ట్ ఆఫీస్ లో ఇచ్చిన ఏటీఎం ప్రతి ఏటీఎంలో వినియోగించుకోవచ్చని, పాతకాలంలో ట్రంకాల పద్ధతి నుంచి నేటి కంప్యూటర్ పరిజ్ఞానికి మారామని, అలాగే మండలంలో కరపత్రాలు భారీ స్థాయిలో ముద్రించి అందరికీ తెలిసే విధంగా పోస్ట్ ఆఫీస్ సేవలను పూర్తిగా తెలియపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సూపరిండెంట్ పోస్ట్ ఆఫీస్ విశాఖపట్నం ఆర్ రాహుల్ ఐ పిఒ ఎస్, ఇన్స్పెక్టర్ పోస్ట్ వెస్ట్ సబ్ డివిజన్ ఎం సత్యనారాయణ, ఐపిపిబి మేనేజర్ శ్రీదేవి,ఆనందపురం పోస్ట్మాస్టర్ ఎం ఎస్ హెచ్ కృష్ణ, సర్పంచ్ చందక లక్ష్మి, కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, చందక సూరిబాబు, సచివాల కన్వీనర్ సినగం చిన్నరామారావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తకాల ప్రదర్శన

విశాలాంధ్ర - హుకుంపేట : గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవా రం రెండవ రోజు మండల కేంద్రంలో ని జిల్లా శాఖ గ్రంథాలయంలో పుస్త కాల ప్రదర్శన నిర్వహించారు. గ్రంధా లయంలోనున్న వివిధ రకాల కాంపి టేటివ్ ఎగ్జామ్స్‌కు సంబంధించిన పుస్తకాలతో పాటు వివిధ రకాల పుస్తకాలపై స్థానిక ప్రభుత్వ జూని యర్ కళాశాల విద్యార్థులకు అవగా హన పరిచారు. సందర్భంగా పాల్గొ న్న కాలేజీ ప్రిన్సిపాల్ సింహాచలం నాయుడు,వైఎస్ఆర్ సీపీ గౌరవాధ్య క్షులు గండేరి చిన్న సత్యం, మాజీ జెడ్పిటిసి కే.కాసులమ్మ, సోషల్ మీడియా కన్వీనర్ టి సురేష్ కుమా ర్ లు పాల్గొని అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన దేవాలయాలు లాంటివని, బాగా కష్టపడి చదివే విద్యార్థులకు ఇవి ఎంతో ఉపయోగ పడతాయని చెప్పారు. ప్రతి రోజు విద్యార్థులు ఖాళీ సమయంలో గ్రంథాలయాలకు సందర్శించి విజ్ఞానం పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ అధికారిని వి మానస, కాలేజ్ సిబ్బంది రమేష్ నాయుడు, మత్స్యరాజు, నాగ కిరణ్, నాగమ ణి,రాము, కోటి బాబు, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర - నర్సీపట్నం : గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పుస్తక ప్రదర్శన ను ప్రముఖ వైసీపీ నాయకుడు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు ప్రారంభించారు. తన మిత్రులతో కలసి పుస్తకములను తిలకించారు.అనంతరం జరిగిన సభలో విద్యార్థులను ఉద్దేశించి గ్రంథాలయాలను వినియోగించు కోవాలని మంచి స్థాయి లో స్థిరపడాలని కోరారు. తన స్నేహితులతో కలిసి గ్రంథాలయం వెనుక భాగంను సందర్శించి పాడైన గచ్చును బాగుచేయించి, సిమెంట్ చైర్స్ కుడా అతి త్వరలో వేయిస్తానని హామీ ఇచ్చారు. విశ్రాంత ప్రిన్సిపల్ కుమార్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్, అబ్దుల్ కలామ్ లను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, మత్తు పదార్దాలు, మత్తు పానీయములకు దూరంగా ఉండాలని, వాటి ప్రభావం ఎంత భయంకరంగా ఉంటుందో విద్యా ర్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రేమాకర్, రిటైర్డ్ ఎంపీడీఓ, రామగోపాల్, పారిశ్రామికవేత్త, గొలుసు. శ్రీనివాసరావు, రిటైర్డ్ ఇంజనీర్ రాజుబాబు పాల్గొన్నారు. వివిధ పాఠశాలల నుండి 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర - చింతూరు : జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నవంబర్ 14 దినోత్సవం పురస్కరించు కొని పలు క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు వారం జేకే సిటీ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో వనమూలికా వైద్యులు జమాల్ ఖాన్ చేతుల మీదుగా బహుమతులను మెమొంటోలను విద్యార్థులకు అంద జేశారు. తొలుత లాంగ్ జంప్ కోర్టును ప్రారం భించారు. స్ఫూర్తిగా త పదవ తరగతిలో ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులను సాధించేందుకు ప్రతి విద్యార్థిని విద్యార్థి పాటు పడాలని అత్యధిక ర్యాంక్ పొందిన ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారంగా వారికి ప్రత్యేకంగా నగదు బహుమతిని తమ జే.కే.సి.టి ట్రస్ట్ ద్వారా పురస్కారాలు అందజేస్తామని జమాల్ ఖాన్ ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం పలు క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు జేకే సిటీ మెమొంటోలను అందజేశారు. తదుపరి పాఠశాల సిబ్బంది మండల విద్యాధికారి విద్యా కమిటీ చైర్మన్లు జమాల్ ఖాన్ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్. అడ్వైజర్ కమిటీ సభ్యులు సయ్యద్ సుబహాని, విద్యా కమిటీ చైర్మన్ ఎండి జిక్రియా, ఎంఈఓ వి లక్ష్మీనారాయణ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.బాలకృష్ణ. సీనియర్ ఉపాధ్యాయులు ఎస్.సుబ్బయ్య. ఏ.రమేష్, కే నాగరాజు. కే.స్వాతి. పెంటమ్మ. కే. భద్రయ్య. జి.రాజు, రత్తయ్య, ప్రసాద్ రావు, శ్రీనివాస్, ఎం, రాజు తదితరులు పాల్గొన్నారు.

జగనాసుర పాలన అంతమొందించే వరకు కలసి పోరాడుదాం

విశాలాంధ్ర - చోడవరం : రాష్ట్రంలో అధికార జగనాసుర పాలన అంతమొందించే వరకు తెలుగుదేశం, జనసేన పార్టీలు సంయుక్తంగా పోరాడ వలసినదేనని అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గ ఇన్చార్జి లు బత్తుల తాతయ్య బాబు, పి.వి. ఎస్.ఎన్.రాజు స్పష్టం చేశారు. స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో బుదవారం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు అధ్యక్షతన చేసిన ఐక్య, ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ రెండు పార్టీలు పవన్ కళ్యాణ్ పొత్తు ప్రకటించిన దగ్గర్నుంచి కలిసికట్టుగా పనిచేస్తున్నాయని, రానున్న ఎన్నికల్లో సైనికుడి లా పనిచేసి వై.సి.పి.ను అంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. రెండు పార్టీల అధిష్టానం పిలుపుమేరకు కార్యకర్తలు, నాయకులు కలసి కట్టుగా పనిచేతున్నామని జనసేన పార్టీ పీ.వీ.ఎస్.ఎన్.రాజు అన్నారు. వైసిపి ఓటమి కోసం ఇరు పార్టీలు కలిసి పనిచేయాలని తెలిపారు. రాష్ట్రంలో ఉచిత, సంక్షేమ పథకాలతో ప్రజలకు సోమరితనం నేర్పి, సమ్"క్షామం" సృష్టితున్నారని తెలిపారు. జగనన్న పాలనకు గోతులు రహదార్లు, ప్రకృతి వైపరీత్యాలే సాక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు సంఘం ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, చోడవరం బుచ్చియ్యపేట, రోలుగుంట మండలాలు చెందిన మాజీ సర్పంచులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురం అయ్యప్ప ఆలయులో మహా నారాయణ సేవ

విశాలాంధ్ర - భీమిలి : భీమునిపట్నం రూరల్ మండలంలో గల లక్ష్మీపురం శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠం లో బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి వారు నిత్య అన్న సమారాధాన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైనది ఉదయం శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం లో ధరకర్త గురుస్వామి డా: గాడు తాతినానాయుడు, పురోహితులు పెంటకోట వెంకటరమణ శర్మ ఆధ్వర్యములో మొట్టమొదట గోపూజ కార్యక్రమం,శ్రీ లక్ష్మిగణపతి హెూమము మరియు శ్రీ అయ్యప్ప స్వామివారికి పంచామృతాభిషేకములు కార్యక్రమములు మరియు పాలు పొంగించి అన్నదానం కార్యక్రమమును ప్రారంభించడమైనది. మొదటిరోజు అన్నదానము లో భాగముగా అన్నదాతగా శ్రీ పొప్పాప్పు కాశీరావు ఆర్థిక సహాయము తో నిర్వహించడమైనది. అన్నదాన కార్యక్రమమును పూజ్య శ్రీ రామకృష్ణానంద ప్రారంభించారు.తదుపరి పూజ్యా శ్రీ రామకృష్ణనంద గారు అన్న సమారాధాన నిర్వాహకులు గాడు తాతినాయుడును, సాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో భీమునిపట్నం శాసనసభ్యులు,మాజీమంత్రిముత్తముశెట్టి శ్రీనువాసరావు పాల్గొని కార్తీక మాసములో అన్నదానం చాలా గొప్ప కార్యక్రమం అని సేవాభావంతో పనిచేస్తున్న నిర్వాహకులు గురుస్వామి గాడు తాతినాయుడు ను అభినదించారు ఈ కార్యక్రమంలో పూజ్య శ్రీ రామకృష్ణనంద,భీమునిపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తముశెట్టి శ్రీనువాసరావు భీమునిపట్నం జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పుడు, భీమునిపట్నం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు వాసురాజు,ఉపాధ్యక్షులు బోని బంగారునాయుడు సింగనబంధ సర్పంచ్ గాడు వెంకటనారాయణ,గుడ్డాల ఎల్లయ్య,మజ్జి వెంకటరావు,నీలాపు సూర్యానారాయణ, గురుస్వాములు,రోనంకి రవినాగేశ్వరరావు, కంరుభుక్త వెంకన్న, కరుభుక్త అప్పలనారాయణ,కనకల అప్పలరాజు కరుభుక్త రమణ మరియు అయ్యప్ప స్వామి భక్తులు అన్నదాతలు పాల్గొన్నారు.మొదటిరోజు అన్నదానం లో భాగంగా సుమారు 400 మంది అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు

26న రాధాకృష్ణుల మహోత్సవం

విశాలాంధ్ర - పెందుర్తి : విశాఖ నగరంలో ఆర్కే బీచ్ వద్ద నవంబర్ 26న రాధాకృష్ణల మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిపించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా యాదవ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు తెలిపారు. వేపగుంటలో యాదవ సంఘం సీనియర్ నాయకుడు చందక చలపతిరావు ఆధ్వర్యంలో రాధాకృష్ణల మహెూత్సవం విజయవంతం చేయాలని కోరుతూ పెందుర్తి నియోజకవర్గం ముఖ్య నాయకులతో కలిసి ఆయన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఓమ్మి సన్యాసిరావు. జిల్లా యాదవ సంఘం ఉపాధ్యక్షులు ఉరుకుటి మహాలక్ష్మి నాయుడు. పెందుర్తి నియోజకవర్గం యాదవ్ సంఘం అధ్యక్షులు ఉప్పిలి కనకరాజు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి యాదవ కులస్తుల ఆధ్వర్యంలో రాధాకృష్ణల మహెూత్సవాన్ని కార్తీక్ మాసంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని, ఈ కార్యక్రమాన్ని యాదవ కులస్తులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతినిధులు కాయితీ ఎర్నిబాబు, మొల్లి అప్పారావు, పల్ల దుర్గారావు, ముప్పలా సురేష్, పీతల విష్ణు, మామిడి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గౌరీ పరమేశ్వరుల వరి దుబ్బు ఊరేగింపు

విశాలాంధ్ర - నర్సీపట్నం : గౌరీ పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నర్సీపట్నంలో పలు వార్డుల్లో అంగరంగ వైభవంగా జరిగింది. గవర వీధి గౌరీ పరమేశ్వరి ఆలయం వద్ద నుంచి అమ్మవారి వరిదుబ్బు ఊరేగింపు కార్యక్రమం కొత్త వీధి మీదుగా కనకదుర్గమ్మ ఆలయం వద్ద చేరుకొని అక్కడి నుంచి గౌరీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను ఆలయం వద్దకు అధిక సంఖ్యలో మహిళలు తీసుకువచ్చారు. కార్తీక మాసం పురస్కరించుకొని ప్రతిరోజు పూజ కార్యక్రమాలు ఇక్కడ జరుగుతాయనీ పూజలు చేయించుకునే భక్తులు ప్రతిరోజ ఆలయానికి వచ్చి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకోవాలని నిర్వాహకులు కోరారు.